మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :288 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 19-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## 30 ఏళ్ల కల సాకారం

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టుకుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది.

## సమయం ఇవ్వండి..

### ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ..



పెద్దన్నను కలిసేందుకు ముప్పై మూడోసారి హస్తినకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి.. అఖిలపక్షంతో వస్తున్నాం సమయం ఇవ్వాలని ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ సోమవారం లేఖ రాశారు.. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర మద్దతు కోరారు. విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులకు ఆమోద ముద్ర పడింది. పార్లమెంట్ ఆమోదం పొందేలా కలిసి కట్టుగా కృషి చేసేందుకు అఖిలపక్షాలు సంసిద్ధమయ్యాయి.సభలో చెప్పినట్టుగా రేవంత్ సర్కార్ పార్లమెంట్‌లో బీసీ బిల్లుల ఆమోదం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది.. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ ప్రతినిధులతో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సమయం ఇవ్వాల్సిందిగా ప్రధానికి లేఖ రాశారు సీఎం రేవంత్ రెడ్డి.. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులను శాసనసభ ఆమోదించిన విషయాలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. సమయం ఇవ్వాలని కోరారు..తెలంగాణలో ఇప్పుడు విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో , షెడ్యూల్ కులాలు 15 శాతం, షెడ్యూల్ తెగలు 7శాతం, మైనార్టీలు 4 శాతం, %దీజ%లకు 23 శాతం రిజర్వేషన్లు వున్నాయి. ఐతే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగుణ నివేదిక ప్రకారం బీసీలు 56.36 శాతం . ఆ మేరకు రిజర్వేషన్ల పెంపుఆవశ్యకతను వివరిస్తూ కేంద్ర మద్దతు కోరనుంది అఖిలపక్షం.. అపాయింట్‌మెంట్ కోరుతూ పెద్దన్నకు లేఖ వెళ్లింది. ఇక ప్రధాని కార్యాలయం నుంచి పిలుపే తరువాయి అఖిలపక్షం ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలవనుంది..కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్?కు మరో లేఖ..

2లో

## కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు



హనుమకొండ : కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదని అన్నారు. అందుకే చర్చలేని సమయంలో, బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని చెప్పారు. ఇవాళ(మంగళవారం) హనుమకొండలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల్లో మంత్రులు పాల్గొన్నారు.దేవాదుల ఫేస్-3 పంప్‌హౌస్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూజలు మాత్రమే చేశారు. సాంకేతిక కారణాలతో పంపు ఆన్ చేయలేక పోయామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాత్రి పొద్దుపోయాకనైనా పంపు ఆన్ చేస్తామని తెలిపారు. ఎంత రాత్రయినా వరంగల్‌లోనే ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే అని తెలిపారు. కమీషన్ల కోసం,శిలా

2లో

## ఆ నివేదికను తక్షణమే బయటపెట్టాలి..

### రేవంత్‌పై కవిత ప్రశ్నల వర్షం



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాకా కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత విమర్శించారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ పదేళ్ల పాటు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వీపీసింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని గుర్తుచేశారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని చెప్పారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని

2లో

## మేడిగడ్డ వ్యవహారం

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ( మంగళవారం) విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిపై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్ష్యులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.




## సునీతా విలియమ్స్ క్షేమంగా తిరిగి రావాలని..

వారం రోజుల మిషన్ కోసం వెళ్లి అంతరిక్షంలో చిక్కుకున్న నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ 9 నెలల ఎదురు చూపుల తర్వాత స్వదేశానకి తిరుగు ప్రయాన మయ్యారు.కొన్ని గంటల్లో సహచర బృందంతో కలిసి భూమిపై కాలుమోపనున్న సునీత రాక కోసం భారతదేశంలో ఉన్న ఆమె పూర్వీకులు సహా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. ఆమె తల్లి, సోదరుడు, సోదరి సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

## బీసీ సంఘాలు అలా చేయొద్దు..రేవంత్ కీలక సూచన



హైదరాబాద్: పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు

2లో

# సమయం ఇవ్వండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ..

ఇదిలాఉంటే.. సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్?కు మరో లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్ పేరును "పొట్టి శ్రీరాములు చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్" గా మార్చాలని కోరుతూ కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు సీఎం లేఖ రాశారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్? రెడ్డి పేరును పెట్టడంతో.. పొట్టి శ్రీరాములు పేరును చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పెట్టాలని సీఎం రేవంత్? రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

# కేసీఆర్‌కు అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు

ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దానికంటే రైతులు ఎక్కువ సాగుచేశారని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చామన్నారు. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళ్తామని అన్నారు. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే రైతులకు ఈ స్థితి వచ్చేది కాదని తెలిపారు. అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు, సన్నద్ధత ప్రేరణ కార్యక్రమం



కాజిపేట్ మార్చి 18 నమస్తే హైదరాబాద్
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కాజీపేట యందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు మరియు పరీక్షల సన్నద్ధత ప్రేరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో ఉన్నతమైన ప్రతిభను కనబరిచి జీవితంలో ఉన్నత స్థానాలను ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మహేష్ శైలజ రమేష్ బాబు సతీష్ కుమార్ సునీత విజయశ్రీ అలివేలు మంగ పిటి జ్యోతిలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీఎంసీ ఎన్క్లేవ్ లో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం పీఏసీ,ఎమ్మెల్యే గాంధీ కాలనీలో పర్యటించారు.కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ గారు జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.కాలనీలో నిత్యం తిరుగుతున్న ట్యాంకర్ల వల్ల ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని, రోడ్లపై నిలిపి కాలనీ వాసులకు, పాదచారులకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్ల ను ఆక్రమించి కాలనీ వాసులకు ఇబ్బందులకు గురిచేయవద్దని, ఒక క్రమ పద్ధతిలో మంచి నీటి ట్యాంకర్ల ను నడపాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్ సీఎంసీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు సాంబశివరావు, రామ్మోహన్, మురళి కృష్ణ, మూర్తి, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ నివేదికను తక్షణమే బయటపెట్టాలి.. రేవంత్‌పై కవిత ప్రశ్నల వర్షం

అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది.. కానీ ఆ నివేదికను ఇప్పటివరకు ఎందుకు బయట పెట్టలేదని నిలదీశారు. ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిందో సమాధానం చెప్పాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను నియమించిందని గుర్తుచేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కులాలు , గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదని అడిగారు. బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.బీసీ రిజర్వేషన్ల బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు. ఏ గ్రూపునకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోకుండా చూడాలి. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్‌ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ రూ.20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం రూ.9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారు. దేశంలో 50శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15శాతం మాత్రమే సంపద ఉంది. ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది. భిన్న వృత్తుల సమాహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు. అయినప్పటికీ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరం. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండటం ఆందోళనకరం. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుంది. సంచార జాతుల వారి కోసం కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ప్రత్యేకంగా కోటాను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని అమలు చేయకపోవడం దారుణం' అని కవిత పేర్కొన్నారు.

# బీసీ సంఘాలు అలా చేయొద్దు..రేవంత్ కీలక సూచన

ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు.2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు.బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# మాదిగలకు రానున్న అసెంబ్లీ - పార్లమెంట్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కేటాయించాలి.

## వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ



హనుమకొండ మార్చ్ 18 నమస్తే హైదరాబాద్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9%రిజర్వేషన్ ఇవ్వడం హర్షణీయం వారికి ఎం హెచ్ పి ఎస్ పక్షాన మాదిగల పక్షాన కృతజ్ఞతలు నామినేటెడ్ పదవులలో కూడా మాదిగలకు అవకాశం ఇవ్వాలిమాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఎంహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మైస ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగల హక్కులను సాధించే దిశగా కొన్ని దశాబ్దాల ఉద్యమ కాలంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి క్రియాశీలకంగా పనిచేసిందని ఆవిర్భావం నుండి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు ఎస్సీల రిజర్వేషన్ కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు మాదిగ జేఏసీతో కలిసి కూడా పనిచేసి సంపూర్ణంగా విజయవంతం చేయడంలో ఎస్సీ ల వర్గీకరణ రిజర్వేషన్ సాధించడంలో ఎంహెచ్ పి ఎస్ క్రియాశీలకంగా పనిచేసింది అని అన్నారు.గత ప్రభుత్వంలోని దళిత బంద్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ యొక్క పథకాన్ని అమలులో ఉంచాలన్నారు మాది హక్కుల పరిరక్షణ సమితి ఎస్సీల వర్గీకరణ కొరకే కాకుండా అన్ని వర్గాల ప్రజల మేలుకొరకు ఎల్లప్పుడు వారితో అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు.ఎస్సీల వర్గీకరణ మాదిగ అమరవీరుల విజయమని మరియు వారిని ఎప్పుడు స్మరించుకోవాలి మాదిగ అమరుల విగ్రహాలు ట్యాంక్ బండ్ దగ్గర ఏర్పాటు చేయాలని ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అన్నారునామినేటెడ్ పదవులలో కూడా మాదిగలకు అవకాశం ఇవ్వాలిఈ కార్యక్రమము లోమాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ గజ్జల మల్లేష్, పుల్ల రమేష్ ఎం హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు (వరంగల్ జిల్లా) వంతడుపుల అవినాష్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ,కందుకూరి ప్రభాకర్ ఎంహెచ్పిఎస్ హనుమకొండ(జిల్లా ఇన్చార్జి), మందా ఆరోగ్యం సిలుముల రాజు బరిగల బాబు ఒసేపాక రవి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# బేరే నవీన్ కుమార్ గుండె పోటుతో మృతి



## పరామర్శించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

ధర్మసాగర్ మార్చి 18 నమస్తే హైదరాబాద్
ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ బేరె వీరన్న కుమారుడు నవీన్ కుమార్ మంగళవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హన్మకొండలోని జూలై వాడలో ఉంటున్న వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహం నికి పూలామాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరన్నతో పాటు వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ ల పంపిణీ

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 18: తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తుంగతుర్తి పిఎసిఎస్ డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు నల్లపు వేణు వర్మ లు మంగళవారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సైదులు, శ్రవణ్, గోపీచంద్, గణేష్ ,భరత్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 18: తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ ఏబిసిడి మరియు బీసీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నిర్విరామ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పోరాటానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో వర్గీకరణ చేపట్టి మాదిగల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య తూర్పుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుండా గాని సుధాకర్ కలకోట్ల మల్లేష్ మంగళపల్లి నాగరాజ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూరగుండ్ల వీరయ్య చింతకుంట్ల రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంగజాల నారాయణ మృతదేహానికి నివాళులర్పించిన మైదం జోగేశ్వర్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగజాల నారాయణ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఏఎంసి డైరెక్టర్ మైదం జోగేశ్వర్ వంగజాల నారాయణ మృతదేహానికి నివాళు లర్పించి మున్నూరు కాపు సంఘం నుండి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు, ఈ సందర్భంగా మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం నుండి ఎవరు చనిపోయిన ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే రాజీవ్ యువ వికాస పథకం

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ అన్నారు.రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ యువతకు లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాల కోసం 6000 కోట్లు కేటాయించినందుకు,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత చేసిననందుకుగాను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూల్ల రవి ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట మండలం కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి? టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్? మంత్రి వర్గం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ హాజరయ్యారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి?మంత్రివర్గం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్, సీనియర్ నాయకులు అప్సర్ పాషా,భూక్య కీమా, సుజాత,మాజీ ఎంపీటీసీ సూరారపు





నిరంజన్, సీనియర్ నాయకులు కొండేటి బాలకృష్ణ,రవీందర్ రెడ్డి,మరుపట్ల సాయి కుమార్,గుంటి కుమారస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,మండల కార్యదర్శి కొండేటి మధుకర్,పులి శ్రీనివాస్,పాక సుజాత,చిదముల్ల భాస్కర్,సంకినేని గంగరాజు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



నమస్తే హైదరాబాద్ : దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.రాయపర్తి మండల కేంద్రంలోని గుబ్బెట తండాలో మంగళవారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు, పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నమస్తే హైదరాబాద్ : :పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ,ఎస్టి,బీసీ,మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందుటకు మార్గం ఏర్పడుతుందన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు.ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు.ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని,ఈ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్,కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్,జూలపెల్లి సురేందర్ రావు, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్,బొట్ల వీరస్వామి,ఎండి సర్వర్,సుల్తానా,రావుల రాజు,మోహన్,బొట్ల వెంకన్న,ముక్కెర సుధాకర్,వంగ సాయి,రంజిత్, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏరియాల్లోనే నీళ్ల కరువు ఎందుకు..?

రాష్ట్ర రాజధాని భాగ్యనగరం, ఒకప్పుడు నీటి వనరుల సమృద్ధితో ప్రసిద్ధి చెందిన నగరం. కానీ ఇప్పుడు హైదరాబాద్ మహానగరం నీటి ఎద్దడి సమస్యతో అల్లాడుతోంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని, ఏప్రిల్-మే నెలల్లో నీటి కటకట అనూహ్య స్థాయిలో ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఈ సమస్యపై అధ్యయనం చేసింది.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నీటి ట్యాంకర్ల సరఫరా 100 శాతం పెరిగింది. ప్రస్తుతం రోజుకు 11 వేల ట్యాంకర్లు సరఫరా అవుతున్నాయి. ఈ వేసవిలో ఇప్పటివరకు 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశారు. అయితే, ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ ట్యాంకర్లలో 4 లక్షలు కేవలం 22,000 మంది పదేపదే బుక్ చేసుకుంటున్నారు. ఈ వినియోగదారులు హైటెక్ సిటీ నుంచి బంజారాహిల్స్ వరకు విస్తరించిన ఉన్నత ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో నీటి కొరత ఎంత తీవ్రంగా ఉందంటే, %×నెమ్మ% చుట్టూ 4-5 కిలోమీటర్ల పరిధిలో ఒక్క చుక్క నీరు కూడా భూమిలో ఇంకే పరిస్థితి లేదు.అభివృద్ధి పేరుతో నగరంలో వేసిన సిమెంట్ రోడ్లు మరియు టాపింగ్స్ ఇప్పుడు భూగర్భ జలాలకు పెను ముప్పుగా పరిణమించాయంటున్నారు నిపుణులు. వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా ఈ సిమెంట్ పొరలు అడ్డుకుంటున్నాయి. ఫలితంగా, భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఒకప్పుడు బోర్ల ద్వారా సమృద్ధిగా లభించే నీరు ఇప్పుడు అరుదైన వనరుగా మారింది. %×నెమ్మ% వంటి ప్రాంతాల్లో అంతా సిమెంట్‌తో నిండిపోవడంతో, నీటి రీఛార్జ్ అవకాశం పూర్తిగా తగ్గిపోయింది.

# బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు కుట్ర పన్నుతున్న కేటీఆర్

## కేటీఆర్...నీ ఫాం హౌజ్ లీలలన్నీ బయటపెడతాం

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలు చేస్తూ కుట్రలకు తెర లేపుతున్నాడని అలాంటి వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు మాజీమంత్రి కేటీఆర్ అధికారమదంతో జన్వాడ ఫాం హౌజ్ లో నడిపించిన అక్రమ వ్యవహారాలన్ని త్వరలోనే ప్రజల ముందు బయటపెడతామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.కేటీఆర్ శని,ఆదివారాల్లో ఫాం హౌజ్ లో విచ్చలవిడిగా సాగించిన లీలలు,ప్రైవేట్ జెట్ విమానాల్లో చేసిన విహార యాత్రల వివరాలన్ని త్వరలోనే వెల్లడిస్తామన్నారు.మంగళవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి పేరు తెచ్చుకోవడాన్ని జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు.అధికారంలో ఉన్నపుడు కేటీఆర్ చేసిన అవినీతి వ్యవహారాలతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ ను శంకరగిరిమాన్యాలు పట్టించారని,అయినా ఇంకా బుద్ధి తెచ్చుకోవడం లేదన్నారు.కేంద్రంలో బీజేపీ కూడా కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నదనీ అదేవిధంగా తెలంగాణలో కూడా కేటీఆర్ ఒక వాట్సప్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకొని నిత్యం అసత్యాలను వల్లెవేస్తున్నాడని బండి సుధాకర్ విమర్శించారు.కేటీఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నాడని,కేటీఆర్ కు త్వరలోనే గుణపాఠం తప్పదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ బుద్ధి తెచ్చుకొని,ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది

## 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నాం

## ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువచ్చిన ప్రభుత్వానికి అభినందనలు



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో జరిగిన చర్చలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నామని,అనాదిగా తమ జాతులు ఊరికి చివర ఉండేవని,40 ఏళ్లుగా రావణకాష్టంలా ఉన్న సమస్యలకు ఈ బిల్లుతో పరిష్కారం లభిస్తుందన్నారు.గ్రామాల్లో ఇంకా ఎస్సీ,ఎస్టీ ల పట్ల వివక్ష పోలేదని తెలిపారు.దేశమంతా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ జోడో యాత్రలో డిమాండ్ చేశారని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ కోరుకున్న వాళ్లు మాలలకు వ్యతిరేకం కాదన్నారు. మాలల కోసం బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలనీ కోరారని,ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు తగిన న్యాయం జరిగే విధంగా మరల ఒకసారి పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణతో అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేస్తారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువచ్చిన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

# ఆరువేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

## నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

**నమస్తే హైదరాబాద్ :** :నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద 6 వేల కోట్లు నిరుద్యోగ యువతకు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉ ందని అందుకే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని,6 వేల కోట్లతో చేపట్టనున్న ఈ పథకం ద్వారా 5 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీల నిరుద్యోగులకు లబ్ధి చేకూరనుందన్నారు.ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు ఋణం మంజూరు చేయనున్నారని,60 నుండి 80 శాతం వరకు రాయితీతో ఈ ఋణాలను మంజూరు చేయనున్నారని,నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,సురేఖ,వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు లకు





ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుచ్చిరెడ్డి,రాయపురం సాంబయ్య, మండల యూత్ అధ్యక్షులు సుదీర్,రాకేష్ రెడ్డి, సునీల్,భాస్కర్,రాజు,రవి,నమ్మయ్య,సతీష్,కుమారస్వామి,రహీం పాషా,సాంబయ్య,శ్రీనివాస్, మహేందర్,మొగిలి,ప్రశాంత్,జనార్ధన్,ఉత్తమ్ కుమార్,జగన్,అరవింద్,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

- బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా
- బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్

**నమస్తే హైదరాబాద్ :** విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బాధితులు రేణుకుంట్ల కుమారస్వామి (ధర్మ),సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు.సంఘటన జరిగిన తీరును బాధితుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు,వంటసామగ్రి,5 క్వింటాళ్ల బియ్యం, రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే కు వివరిస్తూ బోరున విలపించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరు కుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు.భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందివ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ని పరామర్శించిన ఎంపీ రవిచంద్ర



**నమస్తే హైదరాబాద్ :** :రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్ రావులు ఇటీవల తన తండ్రిని కోల్పోయిన కేంద్ర అటవీ,పర్యావరణ,వాతావరణ శాఖల మంత్రి భూపేందర్ యాదవ్,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.భూపేందర్ యాదవ్ తండ్రి బాబు కదమ్ సింగ్ యాదవ్ తన 92వ ఏటా ఈనెల 15వతేదీన మృతి చెందారు.ఎంపీలు రవిచంద్ర, కృష్ణయ్య,మస్తాన్ రావులు హర్యానాలోని జమాల్ పూర్ వెళ్లి బాబా కదమ్ సింగ్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని పార్థించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితర ప్రముఖులు ఉన్నారు.



## రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త పంట ఋణాలు మంజూరు చేయాలి

### డిపాజిట్లు,రుణాల రికవరిపై దృష్టి సారించాలి

### గడువులోగా లక్ష్యాలను సాధించాలి

### తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు


**నమస్తే హైదరాబాద్ :** :మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్ లో రాయపర్తి,నందనం, ఐనవోలు,వర్ధన్నపేట సొసైటీలు,ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు,నోడల్ అధికారులు,సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట ఋణాలు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేయాలని,బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని,డిపాజిట్లు బంగారు రుణాలపై దృషిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారినీ ఏజిఏం గొట్టం స్రవంతి,బ్రాంచ్ మేనేజర్లు సమత,శ్రావణ్,బద్రునాయక్,నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,వర్ధన్నపేట,రాయపర్తి పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,సొసైటీ సీఈఓలు వెంకటయ్య,యాదగిరి,సంపత్, సోమయ్య,సిబ్బంది సురేష్,సమ్మయ్య,ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఓర్నీ! సూర్యాభాయ్ ఇలా అయితే ఎట్లా.

బుధవారం (19-03-25) శ్రీకాకుళం జిల్లా-13, విజయనగరం-18, పార్వతీపురం మన్యం-14, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-2, తూర్పుగోదావరి-7, ఏలూరు-1 మండలాల్లో(58) వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు గురువారం 37 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా పెద్ద దేవళాపురంలో 42.7ళీ%జ%, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 42.6ళీ%జ%, వైఎస్సార్ జిల్లా ఖాజీపేటలో 41.8ళీ%జ%, ప్రకాశం జిల్లా దరిమడుగులో 41.5ళీ%జ%, అనంతపురం జిల్లా నాగసముద్రం, అన్నమయ్య జిల్లా వత్తలూరు 41ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అలాగే 7 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 42 మండలాల్లో వడగాల్పులు వీచాయన్నారు. ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. ప్రజలు వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలి, డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి %ూ=ూ% (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.




## మోడీ ప్రభుత్వం తెచ్చే విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం

### రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిది

### కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి

### యూజీసీ నూతన ముసాయిదాతో ప్రైవేటీకరణ దిశగా విశ్వవిద్యాలయాలు

### కేయూలో పి.డి.ఎస్.యు. విద్యార్థుల ర్యాలీ, యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

**నమస్తే హైదరాబాద్ :** బీజేపీ ప్రభుత్వం విద్యారంగం,విశ్వవిద్యాలయాల్లో తీసుకువచ్చే సంస్కరణలు దేశ సమైక్య స్ఫూర్తికి,లౌకిక వ్యవస్థ మనుగడకు,ప్రజల ఐక్యతకు,దేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతున్నదని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అన్నారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేయూ లైబ్రరీ నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామర్స్ సెమినార్ హాల్ లో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ప్రొఫెసర్.వై.వెంకయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యారంగ నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిదని ప్రశ్నించారు.? దేశ అభివృద్ధి,సమాజ పురోభివృద్ధి ధ్యేయంగా విద్య రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన మోడీ ప్రభుత్వం,దేశంలో మతోన్మాదఅభివృద్ధి, పెట్టుబడిదారుల ప్రయోజనాలే ధ్యేయంగా సంస్కరణలకు పూనుకోవటం చాలా దుర్మార్గమన్నారు. దేశంలోని విద్యావేత్తలు మేధావులు ప్రజాస్వామిక వాదులు,వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు,సూచనలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో నూతన జాతీయ విద్యా విధానం- 2020, యూజీసీ నూతన ముసాయిదా 2025 తీసుకు వచ్చిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో,రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి,నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకుండా, టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయాలను పూర్తి సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించే అధికారం గవర్నర్లకు అప్పగించడం రాజ్యాంగానికి విరుద్ధమని,ఎలాంటి బోధనా అనుభవం లేని వారిని సైతం వైస్ ఛాన్సలర్ లుగా నియమించుకోవచ్చుననే నిబంధనను ముసాయిదాలో చేర్చడం అంటేనే భవిష్యత్తులో ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు యూనివర్సిటీలను అప్పగించే కుట్ర కోణం దాగి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన విశ్వవిద్యాలయాల మనుగడ,స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు.






పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోల మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశంలో మనువాద రాజ్య స్థాపనలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను,విశ్వవిద్యాలయాలను ప్రైవేటీకరిస్తూ,దళిత గిరిజన,బహుజన వర్గాల విద్య,ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలకు గండి కొడుతున్నదనే విషయాన్ని నేటి విద్యార్థి,యువత గ్రహించాలన్నారు. పాలకులు అనుసరించే విద్యారంగ వ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు, విద్యావేత్తలు,మేధావులు,ప్రజాస్వామికవాదులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్,పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు

బి. నరసింహారావు,భాస్కర్,ఎర్ర అఖిల్,నరేందర్, సాయి,సహాయ కార్యదర్శులు వెంకటేష్,సంధ్య, రాకేష్,సురేష్,కోశాధికారి మహేందర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్,రాష్ట్ర నాయకులు పి.అనూష,కేయూ అధ్యక్షులు బి. బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి వి.కావ్య,గణేష్, యాదగిరి,వంశీ,వినయ్,శ్రీజ,సాధన,మల్లేష్,చారి, పెరియార్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా సామాగ్రి పంపిణీ





**నమస్తే హైదరాబాద్ :** :పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఒంటిమామిడిపల్లి ( ఇం. మీ) కు మంజూరు అయిన పీఎం శ్రీ నిధులతో ప్రైమరీ విద్యార్థులకు కొనుగోలు చేసిన ఆట వస్తువులు,ప్లే వే మెథడ్ కి సంబంధించిన పరికరములు,హై స్కూల్ విద్యార్థులకు క్రికెట్ కిట్స్, క్యారమ్ బోర్డ్స్,చెస్ బోర్డ్స్,వాలీబాల్,సాఫ్ట్ బాల్, షటిల్ కిట్స్,టెన్నిస్ కిట్స్,తదితర ఆటవస్తువులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సకీనా బీ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం మాట్లాడుతూ నిజంగా ఈ పాఠశాలలో తను పని చేస్తున్నాను అంటే అది తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. రాష్ట్రంలోనే ఒంటిమామిడిపల్లి పాఠశాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. ఇంతటి గొప్ప పాఠశాల పీఎం శ్రీ కి ఎంపిక కావడంతో ఈ పాఠశాలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. పీఎం శ్రీ లో భాగంగా పాఠశాలకు కంప్యూటర్స్, ట్యాబ్స్,సైన్స్ పరికరాలు,కిచెన్ గార్డెన్, మంజూరయ్యాయని తెలిపారు. ముమ్ముందు పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ఒంటిమామిడిపల్లి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోనె రాజు,పాఠశాల అడ్వైజర్ మహమ్మద్ రఫీ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం హర్షణీయం

## టీపీసీసీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి



నమస్తే హైదరాబాద్ : ళితుల సంక్షేమం,అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి అన్నారు.మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి టీపీసీసీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఏక సభ్య కమిషన్ నివేదిక అనుగుణంగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం ఎస్సీలకు ఎంతో శుభపరిణామమని అన్నారు.గ్రూప్ 1,క్యాటగిరి ఉపకులాలకు ఒక శాతం,గ్రూప్ 2 మాదిగ ఉపకులలకు 9 శాతం,గ్రూప్ 3 ఉపకులలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఎస్సీల అభివృధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని మరొక్కసారి రుజువు అయ్యిందన్నారు.తెలంగాణలో తొలిసారి దళితులందరికీ సమాన ప్రయోజనాలు,సామాజిక న్యాయం జరిగిందని అన్నారు.దళితుల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఎస్సీల గత 50 సంవత్సరాల కల నెరవేరిందని,దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం నెరవేరిందన్నారు.ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు సమాన ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# నేటి ఆధునిక యుగంలో స్వేచ్ఛగా జీవించలేని స్థితిలో మహిళలు

## సి.ఎస్.సి.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి






నమస్తే హైదరాబాద్ : :భారతదేశంలో స్త్రీ స్వేచ్ఛాజీవిగా బతకడానికి కావాల్సినంత స్వేచ్ఛ ఉంది,కానీ స్వేచ్ఛగా జీవించలేక పోతుందని సి.ఎస్.సి.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి అన్నారు.శ్రీ రాగరమ్య కల్చరల్ అండ్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా ఉత్సవాలలో భాగంగా వనిత నీకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సి.ఎస్.సి.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి హాజరయ్యారు. %శ్రీ%అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక మగవాని విజయ వెనుక ఒక ఆడది ఎలా ఉంటుందో,ప్రస్తుత మహిళలు సాధిస్తున్న విజయాల వెనక పురుషులు వెన్నంటే ఉంటున్నారని,అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో మగవాళ్ళకి దీటుగా ఉన్న ఇంకా స్త్రీలు వెనకబడిపోతున్నారని దానికి కారణం పురుష అహంకార ధోరణితోపాటు యువత యొక్క వేషధారణ,ఒకరి మధ్య ఒకరికి సమన్వయము లేకపోవడం,కుటుంబాల వ్యవస్థ పటిష్ట ఏర్పాటులో వెనుకంజు,ప్రస్తుత జీవన శైలిలో ఎవరి దారి వాళ్లే అన్నట్లు ప్రపంచం నడుస్తుందని అన్నారు.ఈ ప్రపంచంలో ముందుగా దృడ సంకల్పంలో,ఆలోచన విధానంలో సరియైన నిర్ణయాలు తీసుకోవడంలో సమయానుకూలంగా సందర్భానుసారంగా ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయని ఆలోచించే విధానంలో భారత దేశ స్త్రీలు చాలా వెనకబడి ఉన్నారని తెలిపారు. ఒకపక్క సైన్స్ అండ్ టెక్నాలజీ అందిపుచ్చుకున్న సెల్ ఫోన్,మారకద్రవ్యాలు,వేషధారణ,ఈ మూడు యువత,ముఖ్యంగా మహిళలు అనేక సమస్యల వలయంలో చిక్కుకొని దాని నుండి బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అందుకు ఉదాహరణగా మనం గమనిస్తే ఢిల్లీ నిర్భయ కేసు కావచ్చు,అలాగే మన శంషాబాద్ యువ డాక్టర్ మృతి కావచ్చు,కలకత్తాలో డాక్టర్ విషయంలో జరిగిన సంఘటన కావచ్చు,ఖమ్మంలో ఒక ట్రైబల్ యువత పై జరిగిన అత్యాచార సంఘటన కావచ్చు,సరియైన ఆలోచన ధోరణి లేకపోవడం,ఒక కారణం అయితే,చుట్టు ప్రక్కల పరిస్థితులను గమనించకపోవడం ఇంకొక కారణమని వివరించారు.నేడు ఈ కార్యక్రమం ఇంత అద్భుతంగా జరుగుతుందంటే కారణం పిల్లల నైపుణ్యంతో కూచిపూడి భరత నాట్యము,కథ సాంగులతో ప్రదర్శన ఇస్తూ ఇక్కడకి విచ్చేసిన ముఖ్య అతిధులు,ప్రేక్షక మహాశయులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు,ఇలాంటి వాతావరణం మరి యువతకు బయట దొరకటం లేదు ఎందుకు? అని ప్రశ్నించారు.మీ పిల్లలకు పరుగెడుతున్న ప్రపంచంతోపాటు మన జీవన విధానంలో మార్పులు రావాలి,ఆ మార్పులు సమాజానికి మన కుటుంబానికి ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం మనం కల్పించాలి పిల్లలతో మామేకమై,ఒక తల్లిదండ్రుల కన్నా ఒక స్నేహితుడిగా వెళ్ళండి,ఒకరి అభిప్రాయాలను ఒకళరు గౌరవించండి అలాగే పిల్లలు ఏమి చెబుతున్నారు ఏం చేస్తున్నారు ఎలా ఉన్నారు గమనించండి,వారికి కావలసిన స్వేచ్ఛనిస్తూ సమాజంలో వారి బాధ్యతను గుర్తు చేయవలసిన బాధ్యత మీకు ఉంది,ఇలా చేయడం వలన కొంత స్త్రీలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు,మారక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా చేస్తుందని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు.కుటుంబ వ్యవస్థ ఎంత పటిష్టంగాగా ఉంటే సమాజం అంత ధృడంగా ఉంటుందని స్వామి వివేకానంద చెప్పినట్లు ప్రస్తుత మన దేశంలో యువత ఎక్కువగా ఉన్నారు,దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది,ఈ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ విజయమార్గాలలో ప్రయాణించాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా కోరుకుంటున్నానని తెలిపారు.ముఖ్యంగా రాగ రమ్యను అభినందిస్తున్నానని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులను,కుటుంబ సభ్యులను ఒకే వేదిక మీదకి తీసుకు వచ్చి భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలకు పుట్టినిల్లు మన సంప్రదాయాలను,మన సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత యువత మీద ఉందని వారి బాధ్యతను అహ్లాదకరమైన వాతావరణం కావాలి అంటే ఎలా ఉండాలని ఈ వేదికని నిర్మించి మనలందరిని ఒక చోటకు చేర్చి ఆనందానికి అలా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి యువతకు చదువు ఒక్కటే మార్గం కాదు వివిధ కళలలో కూడా వాళ్ళ నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవచ్చని రమ్య ఈ వేదిక ద్వారా నిరూపించారన్నారు.ఇలాంటి అవకాశాలు చాలా కొద్ది మందికి దొరుకుతాయి వీటిని యువత సద్వినియోగం చేసుకొని మిగతా వారికి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.హాస్య బ్రహ్మ,ప్రముఖ జర్నలిస్ట్ శంకర్ నారాయణ,ప్రముఖ సాహిత్య వేత,విశ్లేషకులు,కవి నారాయణ స్వామి ప్రిన్సిపాల్,తిరుపతి నాట్య గురువు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ



నమస్తే హైదరాబాద్ : బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాధ రవి సోదరుడు బాధ వెంకన్న ఇటీవల మరణించగా మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి నివాసానికి చేరుకొని చిత్రపటానికి నివాళ్లు అర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారులకు ఆశీస్సులు

నమస్తే హైదరాబాద్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీదా మస్తాన్ రావు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారులకు తమ ఆశీస్సులు అందజేశారు.కేంద్ర మంత్రి చౌహాన్ కుమారుల వివాహ రిసెప్షన్ ఢిల్లీలోని ఎయిర్ ఫోర్స్ సుబ్రతో గార్డెన్స్ లో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర, మస్తాన్ రావులు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ హీరో పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు హాజరై పుష్పగుచ్ఛాలిచ్చి,అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కేంద్ర మంత్రి చౌహాన్,వారి కుటుంబ సభ్యులు, బంధువులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.






## ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

నమస్తే హైదరాబాద్ : :విద్యార్థులు జీవితంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని,పరీక్షల సమయంలో ఆందోళనకు ఒత్తిడికి గురికావద్దని అప్పుడే విజయం వైపుగా పయనిస్తామని ఈసిజీ ట్రైనర్స్ శివప్రసాద్,దిలీప్ లు సూచించారు. మంగళవారం రాయపర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,తిర్మాలయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చైర్మన్ జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈసిజీ ట్రైనర్స్ శివప్రసాద్,దిలీప్ లు మోటివేషన్ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు ఎస్ శారదా,సుధాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


# సినిమా



## హీరోయిన్ అభినయకు కాబోయే భర్త ఇతనే!

తమిళనాడుకు చెందిన అభినయ రవితేజ నేనింతే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాలో చిన్న రోల్ కావడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. అయితే అదే రవితేజ నటించిన శంభో శివ శంభో సినిమాతో బాగా ఫేమస్ అయ్యిందీ అందాల తార. అలాగే సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ల సోదరిగ నటించి అందరి మన్ననలు అందుకుంది. వీటితో పాటు కింగ్, దమ్ము, ధ్రువ, సీతా రామం, గామీ తదితర తెలుగు సినిమాలతో ఇక్కడి ఆడియెన్స్ కు బాగా చేరువైంది. వీటితో పాటు మార్క్ ఆంటోనీ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. తెలుగుతో ప్నా తమిళ్, కన్నడ సినిమాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంటోన్న అభినయ గురించి ఇటీవల కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అదేంటంటే.. ఈ అందాల తార త్వరలోనే పెళ్లిపీటలెక్కుందట. ఇటీవల సోషల్ మీడియాలో ఒక ఫొటో షేర్ చేసింది అభినయ. అందులో తాను నిశ్చితార్థం జరుపుకొన్నట్లు, ఉంగరాలు మార్చుకొని, గుడిగంటలు కొడుతున్న ఫొటోని పంచుకుంది. దీంతో అభినయకు కాబోయే భర్త ఎవరు? అతను ఎక్కడుంటాడు? ఏం చేస్తుంటాడు? అతని బ్యాక్ గ్రౌండ్ ఏంటి?అని అభిమానులు, నెటిజన్లు తెగ గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అభినయకు కాబోయే భర్త గురించి కొన్ని ఆసక్తి కర విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాదీనే.. అభినయ కు కాబోయే భర్త పేరు కార్తీక్. కొద్ది రోజుల క్రితం ఇతని పుట్టిన రోజు సందర్భంగా ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను షేర్ చేసింది అభినయ. హైదరాబాద్ కు చెందిన కార్తీక్ ప్రముఖ బిజినెస్ మ్యాన్ అని తెలుస్తోంది. అతను పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక అభినయతో అతనికి 15 సంవత్సరాల నుంచే పరిచయముందని, ఇద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి కూడా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే తమ ప్రేమ, పెళ్లి గురించి అభినయ కానీ, కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.





## తమలపాకులో దాగివున్న హెల్త్ సీక్రెట్స్ తెలిస్తే.. ఎగిరి గంతేస్తారు..!



తమలపాకులో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు దాదాపు చాలా మందకి తెలియదు.. ఇందులో ఉండే విటమిన్స్ అన్నీ ఇన్నీ కావు. తమలపాకులో విటమిన్ ఎ, బి కాంప్లెక్స్, విటమిన్ ఈలు ఉంటాయి. వీటితో పాటు పొటాషియం, కాల్షియం, అయోడిన్, పాస్ఫరస్, ఐరన్, అమైనోయాసిడ్స్, ఎంజైమ్స్, ఫైబర్, కార్బోహైడ్రేట్స్ అన్నీ ఉంటాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకంగా పనిచేస్తాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ ఆకుల్ని మనం సరైన విధంగా తీసుకుంటే షుగర్ దగ్గర్నుంచీ చాలా సమస్యలకి చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. తమలపాకుల్ని ఎలా తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..తమలపాకు తీసుకోవడం వల్ల మలబద్ధక సమస్య తగ్గిపోతుంది. ఈ ఆకు వల్ల కడుపులో అజీర్తి, గ్యాస్ సమస్య రాదు. తమలపాకు వల్ల రొంప సమస్యలు త్వరగా తగ్గిపోతాయి. శ్వాసనాళాలు క్లియర్ అవుతాయి. తమలపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది. అంతేకాదు తమలపాకు షుగర్ కూడా నియంత్రిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటీవ్ మెరుగు చేస్తుంది. తమలపాకుల్ని మనం జ్యూస్‌లా చేసుకుని తాగొచ్చు. దీని వల్ల మనకి శ్వాస సమస్యలు దూరమవుతాయి. పంటి సమస్యతో బాధపడుతున్న వారు తమలపాకు తీసుకోవాలి. ఇందులో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇది పళ్లలో బ్యాక్టీరియా పెరగకుండా చిగుళ్లను పంటిని కాపాడుతుంది. అంతేకాదు తమలపాకు తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యానికి ప్రేరేపిస్తుంది. ఇది డైజెస్టివ్ ఎంజైమ్‌లను వేరు చేయడంలో సహాయపడుతుంది. తమలపాకులో గాయాలు నయం చేసే గుణాలు కూడా ఉంటాయి. తమలపాకు తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యకు చెక్ పెట్టొచ్చు.

## హైదరాబాద్ నుంచే యాపిల్ ఎయిర్‌పాడ్స్ ఎగుమతులు..



ఏప్రిల్ నుంచి హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఎగుమతుల కోసం ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించాలని యాపిల్ యోచిస్తున్నట్లు నిపునులు చెబుతున్నారు. ఐఫోన్‌ల తర్వాత ఆపిల్ భారతదేశంలో ఉత్పత్తిని ప్రారంభించే రెండో ఉత్పత్తిగా ఎయిర్‌పాడ్‌లు ఉండనున్నాయి. భారతదేశంలో ఫాక్స్‌కాన్ హైదరాబాద్ కేంద్రంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఇది ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుందని, కానీ ప్రస్తుతానికి ఇది ఎగుమతులకు మాత్రమేనని యాపిల్ పరిశ్రమల వర్గాలు చెబుతున్నారు. ఆగస్టు 2023లో ఫ్యాక్టరీని స్థాపించడానికి ఫాక్స్‌కాన్ 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 3,500 కోట్లు ఆమోదించింది. ప్రపంచవ్యాప్తంగా టీడబ్ల్యూఎస్ (నిజమైన వైర్‌లెస్ పరికరం) విభాగంలో ఆపిల్ అగ్రగామిగా ఉంది. 2024లో ఈ కంపెనీ 23.1 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇది యాపిల్ సమీప పోటీదారు శామ్‌సంగ్ కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. వివధ పరిశోధన సంస్థల అంచనా ప్రకారం ఇది దాదాపు 8.5 శాతంగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల తర్వాత ముఖ్యంగా కంపెనీ అమెరికాలో తయారీ యూనిట్లలో రాబోయే నాలుగు సంవత్సరాల్లో 500 బిలియన్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించిన తర్వాత ఆపిల్ దేశంలో ఉత్పత్తిని తగ్గించవచ్చనే ఊహాగానాల మధ్య భారతదేశంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పంచుకున్న డేటా ప్రకారం భారతదేశం హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై 20 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తుంది. అయితే వీటిపై యూఎస్‌లో ఎలాంటి సుంకం విధించరు. స్మార్ట్‌ఫోన్‌లు, హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై దిగుమతి సుంకాన్ని యూఎస్ నుంచి దిగుమతులపై మాఫీ చేస్తే భారతదేశం లాభపడుతుందని ఐసీఈఏ ప్రతిపాదించింది. ఏప్రిల్ 2 నుంచి భారతదేశంతో సహా అనేక దేశాలపై పరస్పర సుంకాన్ని విధించాలని ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది . అయితే ఈ వార్తల నేపథ్యంలో కొంత మంది నిపుణులు యాపిల్, ఫాక్స్‌కాన్‌లకు పంపిన మెయిల్స్‌కు కంపెనీ అధికారికంగా స్పందించలేదు.



## ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా షెడ్యూల్ ఇదే.

మార్చి 22 నుంచి భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో బిజీగా ఉండబోతున్నారు. దాదాపు రెండు నెలల పాటు కొనసాగే ఈ లీగ్ తర్వాత, టీమిండియా జూన్ మధ్యలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందు, భారత ఆటగాళ్లు మరో సిరీస్‌లో కనిపిస్తారు. భారత స్టార్లు ఇండియా ఏ జట్టుతో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడనున్నారు.జూన్ 20 నుంచి భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఇండియా ఏ రెండు మ్యాచ్‌లు షెడ్యూల్ చేశారు. ఈ మ్యాచ్‌లు రాబోయే టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా ఉపయోగపడతాయి. ఇందులో యువ ఆటగాళ్లతో పాటు పెద్ద స్టార్లను కూడా చూడొచ్చు.జూన్ మొదటి వారంలో ఇండియా ఏ జట్టు ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమవుతుందని తెలుస్తోంది. దీని కింద, మొదటి మ్యాచ్ జూన్ 4 నుంచి ప్రారంభమవుతుంది. దీని తర్వాత భారత ఆటగాళ్ల మధ్య ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత ఇండియా ఏ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య రెండవ మ్యాచ్ జరగనుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఇండియా ఏ జట్టులో సెలెక్టర్లు అవకాశం ఇస్తారని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో, కరుణ్ నాయర్‌కు స్థానం లభించవచ్చు. ఇటీవల ముగిసిన దేశీయ సీజన్‌లో అతను చాలా పరుగులు చేశాడు. అన్ని ఫార్మాట్లలో అద్భుతంగా రాణించాడు.దేశీయ క్రికెట్ స్టార్లతో పాటు, భారత జట్టులోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి స్టార్ ప్లేయర్స్ కూడా ఇండియా ఏ జట్టులో చేర్చవచ్చు. ఆస్ట్రేలియా పర్యటనలో ఈ ఆటగాళు ్ళ ఇబ్బంది పడుతూ కనిపించారు. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్‌పై టెస్ట్ సిరీస్ గెలవలేని 18 ఏళ్ల కరువును అంతం చేయడానికి, సెలెక్టర్లు స్థిరపడిన ఆటగాళ్లను ఇండియా ఏ తరపున ఆడమని అడగవచ్చు. ఈసారి భారత జట్టు ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను చాలా ముందుగానే ఆడుతోంది.భారత జట్టు చివరి కొన్ని పర్యటనలు జులైలో ప్రారంభమయ్యాయి. జూన్‌లో టెస్ట్ సిరీస్ ప్రారంభం కానున్నందున, భారత బ్యాట్స్‌మెన్ కొత్త పిచ్‌లపై మరింత స్వింగ్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్, ది ఓవల్‌లలో టెస్టులు ఆడాలి. ఈ సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభమవుతుంది. చివరి మ్యాచ్ ఆగస్టు 4న జరుగుతుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 19-03-25 (4).pmd 8 3/18/2025, 11:36 PM